LV Prasad Eye Institute

So that all may see

# చూపు పునరుద్ధరించడానికి కార్నియా మార్పిడి (కెరటోప్లాస్టీ)

మంచి చూపుకు ఒక స్పష్టమైన మరియు ఆరోగ్యవంతమైన కార్నియా తప్పనిసరి. ఒకవేళ అది గాయపడినా, వాచినా, లేదా దెబ్బ తిన్నా కంటిలోనికి కాంతి కేంద్రీకరించబడదు, చూపు అస్పష్టమవుతుంది. అపారదర్శక కార్నియా చూడలేదు. ఈ స్థితిని కార్నియా అంధత్వం అంటారు. ఇది కార్నియా వ్యాధి, గాయం, లేదా ఇన్ఫెక్షన్ వలన రావచ్చు. ఇందులో కంటి కార్నియా అపారదర్శకం అవుతుంది. భారతదేశంలో అంధత్వానికి ప్రధాన కారణం కార్నియా వ్యాధి. భారతదేశంలోని 10 మిలియన్ల అంధులలో, 2 మిలియన్లకు పైగా భారతీయులు కార్నియా అంధత్వ బాధితులు – అందులో 60% మంది 12 ఏళ్లలోపువారు. "రోగి కార్నియా నయం చేయలేకపోయినా లేదా బాగుచేయలేకపోయినా, చూపును పునరుద్ధరించడానికి ఆఫ్థల్మాలజిస్టులు ఒక కార్నియా మార్పిడి ప్రక్రియను సూచించవచ్చు. ఇది ఒక శస్త్రచికిత్సా ప్రక్రియ. ఇందులో దెబ్బతిన్న కార్నియాను మరణించిన ఒక దాతనుంచి ఆరోగ్యవంతమైన కార్నియాతో మార్పిడి చేస్తారు. ఇది అత్యంత సాధారణ మరియు సురక్షితమైన మార్పిడి ప్రక్రియ. కాలేయం మరియు మూత్రపిండంవంటి ఇతర అవయవ మార్పిడులకు భిన్నంగా టిష్యూ సరిపోల్చవలసిన అవసరం లేదు," అన్నారు **డా ముగుందస్, కార్నియా కన్సల్టెంట్, జిఎంఆర్ వరలక్ష్మి ప్రాంగణం, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ, విశాఖపట్నం.**

**ఈ క్రింది స్థితులున్న రోగులకు కార్నియా మార్పిడి శస్త్రచికిత్స అవసరం:**

- ఇన్ఫెక్షన్ లేదా గాయంవలన కార్నియా గాయపు మచ్చ (కార్నియాలో తెల్లని మచ్చ)
- ఇంతకు ముందు జరిగిన కంటి శస్త్రచికిత్సవలన తలెత్తిన సమస్యల కారణంగా దెబ్బతిన్న కార్నియా
- కార్నియా అపారదర్శకతతో జననం (పుట్టుకతో)
- కెరటోకోనస్ అనబడే శంఖు ఆకారంలో కార్నియా బయటికి ఉబ్బడం
- జన్యుపర మరియు వంశపారంపర్య కంటి స్థితులు

**కార్నియా మార్పిడి శస్త్రచికిత్సల రకాలు:** కార్నియా కణాల పొరలతో చేయబడినది. ఈ పొరలు స్పష్టమైన చూపు ఇవ్వడానికి కలిసి పనిచేస్తాయి. వివిధరకాల కార్నియా మార్పిడి ప్రక్రియలు ఉన్నాయి. వీటిలో పూర్తి కార్నియా మార్పిడి చేయబడుతుంది (పూర్తి మందం) లేదా దెబ్బతిన్న కార్నియా కొన్ని పొరలు మార్పిడి చేయబడతాయి (పాక్షిక మందం). కంటి సమస్యపై ఆధారపడి, ఆఫ్థల్మాలజిస్ట్ రోగిని సంప్రదించి చేయవలసిన కార్నియా మార్పిడి రకాన్ని నిర్ణయిస్తారు.

**విజయం రేటు:** కార్నియా మార్పిడి ఒక సురక్షితమైన ప్రక్రియ. దాని విజయం రేటు కంటి సమస్య మరియు చేసిన ప్రక్రియపై ఆధారపడి ఉంటుంది. 1 సంవత్సరం ఫాలో-అప్‌లో సగటు విజయం రేటు 79%. మీకు చేసిన మార్పిడి రకం

మరియు మీ కన్ను ఎలాగ నయమవుతుందనే దానిపై ఆధారపడి, శస్త్రచికిత్స నుండి పూర్తిగా కోలుకోవడానికి మరియు దృష్టిని పునరుద్ధరించడానికి ఒక సంవత్సరం లేదా అంతకంటే ఎక్కువ సమయం పట్టవచ్చు.

కొంతమందికి ఒక కార్నియా మార్పిడికంటే ఎక్కువ అవసరం కావచ్చు. మొదటి మార్పిడిని శరీరం నిరాకరించవచ్చు, లేదా ఇతర సమస్యలు రావచ్చు. అయినప్పటికీ, తిరిగి చేసే మార్పిడికి మొదటిదానికన్నా అధిక నిరాకరణ రేట్ ఉంటుంది.

**మార్పిడి చేయబడిన కార్నియా ఎంతకాలం ఉంటుంది:** కార్నియా మార్పిడులలో అధికభాగం కళ్ళద్దాలతో మంచి దృష్టి తీక్షణతో విజయవంతమవుతున్నాయి మరియు జటిలతలు లేకుండా కనీసం 10 సంవత్సరాలవరకూ పనిచేస్తాయి.

విశాఖపట్నంలోని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో అన్నిరకాల కార్నియా మార్పిడి ప్రక్రియలలో నైపుణ్యంగల అనుభవజ్ఞులైన డాక్టర్ల బృందంచే నిర్వహించబడుతున్న అత్యాధునిక అధునాతన కార్నియా సౌకర్యం ఉన్నది.